Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 166 పేజీలు 8 వెల : 5 మంగళవారం 23 డిసెంబర్ 2025




## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**ఫెస్టివల్ ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష**

**పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన**



# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్



గుంటూరు:యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్థ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.

# బెల్టు షాపుల బెల్ట్ తీయండి





**ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం**

**అధికారులతో సిఎం చంద్రబాబు**

అమరావతి: లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.



## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ**

వీసా దుర్వినయోగం అరికట్టడానికే అని వెల్లడి



## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

**జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**



## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది.

# స్పీకర్ అయ్యాక మాట్లాడడం తగ్గింది

**బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్నా**

**ఎపి స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడ**



విజయవాడ: ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన రాజకీయ జీవితం, స్పీకర్ బాధ్యతలు, సైబర్ నేరాలు, యువత పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కృష్ణాజిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ కావడానికి ముందు తాను ఎక్కువగా మాట్లాడే వాడినని, స్పీకర్ అయిన తర్వాత మాత్రం నోటికి ఎ÷-లాస్టర్ వేసినట్టయ్యిందని వ్యాఖ్యానించారు. సభలో కూర్చుని ఆదేశాలు ఇవ్వడం తప్ప గత రెండేళ్లుగా మాట్లాడే అవకాశం లేదని అన్నారు. స్పీకర్ పదవి చాలా బాధ్యతాయుతమైనదని, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక, టెక్నాలజీ పెరుగుతున్నందుకు సంతోషమే కానీ, అదే స్థాయిలో నేరాలు కూడా పెరుగుతున్నాయని అయ్యన్న పాత్రుడు ఆందోళన వ్యక్తం చేశారు. మనకు తెలియకుండానే బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు మాయం అవుతోందని, సైబర్ నేరాలు తీవ్ర స్థాయికి చేరాయని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందని వెల్లడించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనతో కలిసి ఈ కాలేజీకి వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్న అయ్యన్న పాత్రుడు.. సైబర్ క్రైమ్‌ను అరికట్టేందుకు ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కాలేజీ యాజమాన్యం చేసిన మంచి పని అని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి టెక్నాలజీ అరుదని, సైబర్ క్రైమ్‌పై మొదటిసారి ఈ స్థాయిలో టెక్నాలజీని ఇక్కడ తీసుకువచ్చారని అన్నారు. ఈ విభాగం కోసం కేవీ రావు రూ.1 కోటి 37 లక్షలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం డిజిటల్ వినియోగం భారీగా పెరిగిందని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖకు టెక్నాలజీపై పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ తెలియకపోతే సైబర్ నేరాలను అదుపు చేయడం కష్టమని, పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే, సైబర్ క్రైమ్‌పై ప్రభుత్వం భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సైబర్ టెక్నాలజీ చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. తాను మొదట రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదని అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత ఆయన కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందని, ఎన్టీఆర్‌ను కలిసిన తరువాత ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నామని చెప్పారని వివరించారు. వయసు సరిపోలేదని మొదట తటపటాయించినా, ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని చెప్పారు. ఎన్టీఆర్ దయవల్ల 8 సార్లు ఎమ్మెల్యేగా, 6 సార్లు మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు స్పీకర్‌గా ఉన్నానని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కొంత మేర భ్రష్టుపట్టాయని వ్యాఖ్యానించిన అయ్యన్న పాత్రుడు, యువకులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు



ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు.

**కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..**

**ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు**

**హామీలపై మాయ మాటలు చెబితే ఎలా**

**ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు**

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట



**అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్**

**సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు**

**ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా**

**మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు**

**కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు**

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

**మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు**

**జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే**

**కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి.**

**మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్**



హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చా యని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచా యతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం




న్యూఢిల్లీ: అమెరికా దౌత్య కార్యాలయం హెచ్‌-1, హెచ్‌-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్
మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.?

# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు



హైదరాబాద్: రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము పార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి, హైదరాబాద్ శ్రేయస్సు గురించి మాట్లాడితే.. రేవంత్ రెడ్డి అంతా సొల్లు మాట్లాడారని విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో ఆర్థిక అరాచకత్వం సాగింది' అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కూడా మాజీ మంత్రి మండిపడ్డారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో నువ్వు ఆహ్వానించిన ప్రముఖులే తెలంగాణ ఆర్థిక ప్రగతిని కొనియాడారని హరీశ్‌రావు గుర్తుచేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ఆర్బీఐ గవర్నర్ సుబ్బారావు మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ఒకసారి వీడియో పెట్టుకుని చూడాలని సూచించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అద్భుతమైన ఆర్థిక ప్రగతిని సాధించిందని, మూడు రెట్ల జీఎస్‌డీపీని సాధించిందని, మూడు రెట్ల తలసరి ఆదాయం పెరిగిందని వారు కేసీఆర్ పాలనను మెచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యేను కొంటూ రూ.50 లక్షలతో పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. రూ.50 కోట్లకు రేవంత్ పీసీసీ పదవి కొనుకున్నాడని కోమటిరెడ్డి వెంకటరెడ్డే చెప్పారని గుర్తుచేశారు. రేవంత్‌కు ఒక స్టాండ్, సిద్దాంతం, పద్ధతి లేదన్నారు. ధాన్యం, డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ చేసిందే కేసీఆర్ అని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఇప్పుడైనా ప్రిపేర్ అయ్యి ప్రెస్‌మీట్స్ నిర్వహించాలని

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట



హైదరాబాద్: తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


## జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ



హైదరాబాద్:విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

## జిహెచ్‌ఎంసి వన్‌టైమ్ సెటిల్‌మెంట్

**ఆస్తిపన్ను చెల్లింపులో 90శాతం వడ్డీ రాయితీ**

హైదరాబాద్,: భాగ్యనగరవాసులకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ తీపి కబురు అందించారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' పథకాన్ని ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. చాలా కాలంగా ఆస్తి పన్ను చెల్లించని ఆస్తులపై భారీగా వడ్డీ పేరుకు పోయింది. పన్ను చెల్లింపుదారుల విజ్ఞప్తి మేరకు, 2025?26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రాయితీని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ పథకం ప్రకారం.. పన్ను చెల్లింపుదారుడు తన అసలు పన్ను మొత్తాన్ని చెల్లిస్తూ, దానిపై ఉన్న వడ్డీలో కేవలం 10 శాతాన్ని మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 90 శాతం వడ్డీని కార్పొరేషన్ పూర్తిగా మాఫీ చేస్తుంది. ఈ వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ కేవలం ప్రైవేట్ వ్యక్తులకు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆస్తులకు కూడా వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయ పరిధితో పాటు, ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌లో కలిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు మరియు గ్రామ పంచాయతీల పరిధిలోని ఆస్తులన్నింటికీ ఈ రాయితీ వర్తిస్తుంది. పన్ను బకాయిలు ఉన్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ పథకం ద్వారా అటు ప్రజలకు వడ్డీ భారం తగ్గుతుందని, ఇటు జీహెచ్‌ఎంసీకి భారీగా ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత సర్కిల్ కార్యాలయాల్లో పన్ను చెల్లించి ఈ 90? వడ్డీ మాఫీని పొందవచ్చు.

## రాచకొండ పరిధిలో పెరిగిన నేరాలు

గణాంకాలు వివరించిన కమిషనర్

హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి.కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను పరిష్కరించాం అని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశాం. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్
నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి.. రూ.20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్‌బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండను తీర్చిదిద్దాం అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.
కేసుల వివరాల్లోకి వెళితే.. 579 కిడ్నాప్ కేసులు, 1224 పోక్సో కేసులు, దోపీడి కేసులు 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీలు 589, వాహనాల చోరీలు 876, సాధారణ చోరీలు 1,161, హత్యలు 73, అత్యాచారాలు 330, వరకట్నం మరణాలు 12, గృహ హింస కేసులు 782 నమోదైనట్లు వివరించారు,.

## ప్రతి ఫిర్యాదుపైనా న్యాయ విచారణ

నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో విచారణచేసి న్యాయం చేస్తామని ఎస్పీ సునీల్ షెరాన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలు విన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కార్యాలయానికి 94 ఫిర్యాదులొచ్చాయని, విచారణ చేసి వెంటనే న్యాయం చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. మండలం, డివిజన్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కువగా సివిల్, కుటుంబ కలహా లు, తగదాలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. నంద్యాలలోని సాయిబాబానగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు, అశోక్ , రమణయ్య తన వద్దనుంచి రూ.3.5 లక్షలు నగదు తీసుకుని స్థలం రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి చేయకుండా తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాయిబాబానగర్‌కు చెందిన లక్ష్మిదేవి ఫిర్యాదు చేశారు. పోన్నాపురానికి చెందిన రూపేంద్ర, నీరజాక్షి నుంచి గతంలో స్థలం కొనుగోలు చేశానని, ప్రస్తుతం స్థలం శుభ్రం చేయడానికి వెళ్తే ఆదనంగా డబ్బు లు చెల్లించాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సత్యవతి ఎస్పీకి ఫి ర్యాదు చేశారు. బనగానపల్లె మండలం పలుకూరులో తన పూర్వీకులకు చెందిన స్థలాన్ని అక్రమంగా మాదని మహేశ్, నాగిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యం చేస్తు, బెదిరింపులకు పాల్పడుతున్నారని బేతంచెర్ల మండలం గోరుగట్ల గ్రామానికి చెందిన ఆంజనేయులు ఫిర్యాదు చేశారు.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం

హైదరాబాద్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో దిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

## రెచ్చగొట్టే ప్రసంగాలతో మావో ఐడియాలజీ ప్రచారం

**గాదె ఇన్నియ్యపై రిమాండ్ రిపోర్టు**

హైదరాబాద్:మాజీ మావోయిస్ట్, సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యపై నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్ఐఏ అధికారులు తాజాగా ఆయనను అరెస్ట్ చేశారు. ఇన్నయ్య రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు బయటపడ్డాయి. రిమాండ్ రిపోర్టులో ఏముందంటే.. 'అక్టోబర్ 18వ దేశ భద్రతకు హాని కలిగించేలా గాదే ఇన్నయ్య వ్యాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య తీవ్ర వాఖ్యలు చేశాడు. వికల్ప్ అంత్యక్రియలకు 200 మంది హాజరయ్యారు. అంత్యక్రియల వద్ద అమరుల బంధుమిత్రుల సంఘం పేరుతో బహిరంగ సభ ఏర్పాటైంది. ఈ సభలో విద్వేషాలు రెచ్చగొట్టి మావోయిస్టు ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాదె ఇన్నయ్య పిలుపునిచ్చాడు. దేశంలో కుట్రలు చేసి భద్రతకు హాని కలిగించాలని తీవ్రవాఖ్యలు చేశాడు. దేశంలో అనేక చోట్ల విధ్వంసాలకు పాల్పడాలని కుట్రపన్నాడు. నవంబర్ 24న కేసు నమోదైంది. సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతు తెలపడంతో పాటు వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తానని ప్రసంగించాడు. ప్రజలను విద్వేషాల వైపు రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. గాదె ఇన్నయ్యకు అనేకమంది మావోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నాయి. మావోయిస్టు రిక్రూట్మెంట్‌తో పాటు పార్టీకి ఫండింగ్ కూడా చేశాడు. ఇలాంటి వ్యక్తులు బయట ఉంటే ప్రమాదకరం' అని ఉంది.మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ తర్వాత గాదె ఇన్నయ్య ఛత్తీష్‌గడ్ వెళ్లారు. హిడ్మా తల్లిని కలిశారు. అక్కడున్న నేషనల్, స్టేట్ మీడియాతో పాటు యూట్యూబ్ ఛానళ్లతో హిడ్మా మరణంపై ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు.

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

**ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోదీ**

పనాజి: గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు.

ఉత్తేజిత దినపత్రిక



## తిరుచానూరు శ్రీ శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 22**



తిరుచానూరులోని టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ శ్రీనివాస ఆలయానికి తిరుచానూరుకు చెందిన శ్రీ డి. సాంబశివరావు 600 గ్రాముల వెండి కాసుల హారాన్ని సోమవారం విరాళంగా అందించారు. ఈ మేరకు వెండి కాసుల హారాన్ని టిటిడి అర్చకులు శ్రీ బాబు స్వామి, అధికారులు శ్రీ ముని చెంగల్ రాయులు, శ్రీ ప్రసాద్ లకు దాత అందజేశారు. అనంతరం దాతకు స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను అందించారు.





**- వడ్డెమాన్ లో గణిత ఉపాధ్యాయులకు సన్మానం**

**- విద్యార్థుల ఆలోచనకు పదును గణితం**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్ 22 -**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలకు పదును గణితం అని నందికొట్కూరు కోట పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య మరియు వడ్డెమాన్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లి హుస్సేన్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్డెమాన్ మరియు నందికొట్కూరు పట్టణంలోని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రమును తమ విద్యా ప్రయాణంలో బలమైన పునాదిగా మలుచుకోవాలన్నారు. మానవ జీవితంలో ఆధునిక సాంకేతిక రంగాల్లో కీలక పాత్ర పోషించింది అన్నారు. ప్రాచీన భారతీయ గణిత విజ్ఞానం నుంచి నేటి డిజిటల్ యుగం వరకు గణిత శాస్త్రం ఎలా అభివృద్ధి చెందిందో విద్యార్థులకు వివరించారు. అనంతరం వడ్డెమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి . అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ఎం .బీసన్న మరియు పి .అబ్దుల్ మజీద్ లను పూలమాలవేసి శాలువతో కప్పి సన్మానించారు.

## ఎమ్మిగనూరు అడ్డాగా.... గంజాయి గర్జిస్తోంది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు డిసెంబర్ 22 సోమవారం గత వైఎస్ఆర్ పాలనలో గంజాయి సాగు, సరఫరా రాష్ట్రాన్ని నాశనం చేసింది. ప్రస్తుత చంద్రబాబు పాలనలో గంజాయి సాగు సరఫరా కాకుండా ప్రత్యేకించి “ఈగిల్ “ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రానికి మేలు చేశాడు. దాదాపు గంజాయి సాగు సరఫరా రాష్ట్రంలో అరికట్టారు. కానీ మన ఎమ్మిగనూరు ప్రాంతంలో తెలుగుదేశం పాలన వచ్చినా గంజాయి సరఫరా ఎప్పటిలాగానే కొనసాగుతోంది. ఇందుకు పోలీస్ అధికారులు బాధ్యత వహించాల్సిందే. ఇటీవల పెద్దకాలువ వద్ద భారీ స్థాయిలో గజాయి పట్టుకోవడం జరిగింది... అంతేకాకుండా నందవరం మండలం లోని కనకవీడు గ్రామంలో గంజాయి పంటసాగు బయట పడింది. గంజాయి మాఫియా ఎమ్మిగనూరు లో ఎప్పటినుండో కొందరు పోలీసుల అండతో అడ్డులేకుండా కొనసాగుతావుంది. సుదర్శన్ రెడ్డి సీఐ వున్న రోజుల్లో అన్ని మాఫియాలు అజ్ఞాతం లోకి వెళ్ళాయి.. కొందరు ఊరు వదలి వెళ్లిపోయారు. ఆయన వెళ్ళిపోయిన వెంటనే మాఫియాలు రెచ్చిపోతున్నాయి. పెద్దకాలువ వద్ద అసాంఘిక పనులు చేస్తున్నారని, గంజాయి పేకాట మాఫియాల నుండి ఒక పోలీసు



అధికారి దాదాపు ఇరవై లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోందని ఇందుకు కొందరు “కానిస్టేబుళ్ల మాఫియా” పనిచేస్తోందని వివరంగా పోలీస్ ఉన్నతాధికారులకు నేను గత కొన్ని నెలలుగా తెలుపుతూనే ఉన్నాను. ఆ అవినీతి అధికారి పై చర్యలు లేవు.. గంజాయి అరికట్టిందిలేదు. పోలీసులు అవినీతి, నిర్లక్ష్యమే గంజాయి మాఫియా బలపడడానికి కారణం. స్థానిక ఎస్ఐ, సీఐ లు పటిష్టంగా పనిచేస్తేనే రాష్ట్రంలో గంజాయి అరికట్టబడుతుంది. ఇప్పటికైనా ఎమ్మిగనూరు పోలీసుల పై విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే ఎమ్మిగనూరు మాఫియా అడ్డగా మారిపోతుంది. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

## తిరుపతి పర్యటన నిమిత్తం జిల్లా కు విచ్చేసిన రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కు సాధర స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,డిసెంబర్ 22**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో అర్జీ దారులు నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కౌంటర్ల ను పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల ప్రజా వేదికకు అధిక ప్రాధాన్యత వస్తుందని, అర్జీదారుల సమస్యల ను వేగవంతంగా పరిష్కారం చూపాలని స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం జిల్లా పర్యటన నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కు సాదర స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్...ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీ దారులు మంత్రివర్యులుకు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వయంగా అందజేయడం జరిగింది. మంత్రివర్యులు అర్జీదారుల సమస్యలను సావధానంగా విని పరిష్కారం చూపుతానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోద

ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కౌంటర్లను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి పరిశీలించారు. కౌంటర్ నందు అర్జీదారుల రసీదులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్న సిబ్బందిని (%ూ+=ూ%) వెబ్సైట్ నందు నమోదు చేసే విధానంను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్ నందు నమోదు చేసే సిబ్బంది ఆర్జీదారుల దరఖాస్తులను జాగ్రత్తగా వెబ్సైటు నందు నమోదు చేయాలని తెలిపారు...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి**

**రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?**

**పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు**

**ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి**

**పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన**

**కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**




పెద్దపల్లి: కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

## లబ్దిదారులకు రూ. 5,91,893/ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.





**ఉత్తేజిత న్యూస్ డిసెంబర్ 22 కోడుమూరు**

కోడుమూరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి స్వగృహంలో, నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కాగా, లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సాయనిది పథకం ఒక వరవమని, అవసరం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కేడీసీసీబీ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ధన్యవాదాలు తెలిపారు.లబ్ధిదారుల వివరాల్లోకి వెళితే,పి.రుద్రవరం గ్రామానికి చెందిన సంఘం మోహన్ బాలాజీ 66,900,రూపాయలు,ఆర్ కొంతలపాడు గ్రామానికి చెందిన మల్లేష్ వెంకటేశ్వర రెడ్డికి 40,699రూపాయలు,దిన్నదేవరపాడు గ్రామానికి చెందిన ఎరుకల యల్లేశ్వరికి 56,310రూపాయలు,గూడూరు పట్టణానికి చెందిన నందవరం ముఖేష్ కుమార్కు 25,400రూపాయలు,బాలాజీ నగర్ కు చెందిన పద్మావతికి 65,000రూపాయలు,ప్యాలకుర్తి గ్రామానికి చెందిన చిన్న నాగరాజుకు 62,037,రూపాయలు,పోలకల్ గ్రామానికిచెందిన జయమ్మ 68,916రూపాయలు,గుండ్రవుల గ్రామానికి చెందిన బోయ శ్యామలమ్మకు 95,300 రూపాయలు,పులకుర్తి గ్రామానికి చెందిన మాదిగ భీమక్కకు 31,795రూపాయలు,గూడూరు పట్టణానికి చెందిన సయ్యద్ మహబూబ్ బాషాకి 40,83 రూపాయలు యనగండ్ల గ్రామానికి చెందిన సంధ్యపోగు విద్యాసాగర్కు 38,700రూపాయల చెక్కులను అందించారు

## తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్



తిరుమల:ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది. నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.

## కల్తీ నెయ్యి వ్యవహారం

**చెవిరెడ్డిని విచారించిన సిట్**

అమరావతి: టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సోమవారం విచారించింది. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విచారించారు. కల్తీ నెయ్యి కుంభకోణం జరిగిన సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో సోమవారం విచారణ చేపట్టారు. విచారణలో అప్పట్లో నెయ్యి కాంట్రాక్టును మార్చిన అంశం, ఆ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు, సంబంధిత వ్యక్తులతో జరిగిన చర్చలపై సీబీఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారానికి సంబంధించి కీలక సమాచారాన్ని చెవిరెడ్డి నుంచి సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరుస కేసుల్లో ఆయనపై విచారణ కొనసాగుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.




# అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్

వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి-మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది.2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హోమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.

## టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే గిల్‌ను పక్కనపెట్టాం
# భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్




టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. జట్టులో 15 మంది ఆటగాళ్లనే ఎంపిక చేయగలమని, ఇలాంటి సందర్భంలో ఎవరో ఒకరు టీమ్‌కు దూరం కావాల్సి ఉంటుందన్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించారు. శుభ్‌మన్ గిల్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మపై వేటు పడింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సత్తా చాటిన ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. రింకూ సింగ్ రీఎంట్రీ ఇవ్వగా.. అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కాయి. ఈ రెండు మార్పులు మినహా సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడిన జట్టును అలానే కొనసాగించారు. ఈ జట్టే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్‌ను తప్పించడానికి గల కారణాన్ని అగార్కర్ వెల్లడించాడు. 'శుభ్‌మన్ గిల్ ఎంతటి క్వాలిటీ ప్లేయరో మనందరికి తెలుసు. ప్రస్తుతం అతను పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత టీ20 ప్రపంచకప్‌లో కూడా విభిన్న కాంబినేషన్ల కారణంగా అతనికి భారత టీ20 జట్టులో చోటు దక్కలేదు. ఆటగాడి కంటే టీమ్ కాంబినేషన్ చాలా ముఖ్యం. ఈ సారి కూడా టీమ్ కాంబినేషన్‌లో భాగంగా శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టాల్సి వచ్చింది. 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేయగలం. ఇలాంటి సందర్భంలో ఎవరో ఒకరు జట్టుకు దూరం కావాల్సి ఉంటుంది. దురదృష్టవశాత్తూ ఆ దూరమయ్యే ఆటగాడు గిల్ అయ్యాడు. శుభ్‌మన్ గిల్ లేనప్పుడు అక్షర్ పటేల్ టీ20ల్లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు మళ్లీ గిల్ అందుబాటులో లేడు కాబట్టి ఆ బాధ్యతలను తిరిగి అక్షర్‌కే అప్పగించాం.




## పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్
# ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం హార్దిక్ పాండ్యానేనని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఎక్కువ ప్రభావం చూపాడని చెప్పుకొచ్చాడు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం హార్దిక్ పాండ్యానేనని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఎక్కువ ప్రభావం చూపాడని చెప్పుకొచ్చాడు.నిజాయితీగా చెప్పాలంటే జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఈ సిరీస్‌లో ఎక్కువ ప్రభావం చూపాడు. బుమ్రా ప్రతిభను తక్కువ చేసి మాట్లాడటం నా ఉద్దేశం కాదు. కానీ ఈ సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం హార్దిక్ పాండ్యా. ఈ రాత్రి అతను ఆడిన ఇన్నింగ్సే మా విజయవకాశాలను దెబ్బతీసింది. తొలి మ్యాచ్‌లో కూడా భారత్ కష్టాల్లో ఉన్నప్పుడు అతను వచ్చి కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు.




# మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే గిల్‌ను తప్పించాం

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఇషాన్ కిషన్, రింకూ సింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'శుభ్‌మన్ గిల్ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదు. టీమ్ కాంబినేషన్ కోసమే అతన్ని పక్కనపెట్టాల్సి వచ్చింది. టాపార్డర్‌లో మాకు ఒక వికెట్ కీపర్ కావాల్సి వచ్చింది. అంతే తప్పా శుభ్‌మన్ గిల్ ఫామ్ గురించి కాదు. అతని క్వాలిటీ మీద మాకు ఎలాంటి సందేహాలు లేవు.అతను ఒక అద్భుతమైన ఆటగాడు. మాకు రింకూ సింగ్ అవసరం ఏర్పడింది. అలాగే వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించాలనుకున్నాం. అందుకే రకరకాల కాంబినేషన్లకు అనుగుణంగా ఉండటానికి మేం ఫ్లెక్సిబిలిటీని కోరుకున్నాం. ఆ కారణంతోనే ఈ జట్టును ఎంచుకున్నాం. గిల్ క్లాస్ విషయంలో మాకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవు'అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.తన పేలవ ఫామ్‌పై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. త్వరలోనే మునపటి సూర్యను చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశాడు.

# శుభ్‌మన్ గిల్, జితేష్ శర్మలకు నిరాశ

## ఇషాన్ కిషన్, రింకూ సింగ్‌ల రీఎంట్రీ
## న్యూజిలాండ్ తో టి20 సిరీస్‌కు జట్టు ఎంపిక..
## జనవరి 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం
## 2026 టీ20 వరల్డ్ కప్ కూ ఇదే జట్టు

వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో ఆడబోయే 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. అయితే వికెట్ కీపర్ ఇషాన్ కిషన్, బ్యాటర్ రింకూ సింగ్‌లకు అవకాశం వరించింది. అలాగే, జితేష్ శర్మకు సైతం ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు. గిల్, జితేష్ స్థానంలో రింకూ సింగ్, ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నారు.. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ జనవరి 21 న ప్రారంభం కానుంది. జనవరి 31తో చివరి టీ20 జరుగుతుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన జట్టు 2026 టీ20 వరల్డ్ కప్ ఆడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. జితేష్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టు నుంచి తొలగించారు. వారికి బీసీసీఐ అవకాశం ఇవ్వలేదు. 2026 టీ20 వరల్డ్ కప్, న్యూజిలాండ్‌తో టీ20ల సిరీస్‌కు నలుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్లు, ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలర్ ఆల్ రౌండర్లు, ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆల్ రౌండర్లు, స్పెషలిస్ట్ బ్యాటర్లు, వికెట్ కీపర్ బ్యాటర్లు, స్పిన్నర్లు, పేసర్లు కలిపి మొత్తం 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ జట్టులో ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జార?ండ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. కిషన్ 500కు పైగా పరుగులు చేశాడు. జితేష్ శర్మ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అలాగే, రింకూ సింగ్ కూడా జట్టులోకి రాబోతున్నాడు. రింకూ దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భారత జట్టులో లేడు. ఫామ్ లేమితో సతమతం అవుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కివీస్‌తో భారత టీ20 జట్టు నుంచి, టీ20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేయలేదు. కాగా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. గాయపడ్డ ఆటగాళ్ల స్థానంలో కొత్త ప్లేయర్లను ఎంపిక చేయడం ఇబ్బంది కాదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.మెగా టోర్నీలకు జట్టు ప్రకటించినప్పుడు రిజర్వ్ ప్లేయర్లను కూడా ప్రకటిస్తారు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్ల స్థానంలో వారిని జట్టులోకి తీసుకుంటారు. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టీమ్‌కు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దేవజిత్ సైకియా వివరణ ఇచ్చాడు. 'ఈ టోర్నీ మన దేశంలోనే జరుగుతోంది కాబట్టి ఎవరైనా ఆటగాళ్లకు బదులుగా ఇతరులను ఎంపిక చేయడంలో మాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుకే ఈ జట్టు కోసం ప్రత్యేకంగా రిజర్వ్ ఆటగాళ్లను ప్రకటించలేదు.'అని దేవజిత్ సైకియా చెప్పుకొచ్చాడు.

**న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టు(టీ20 ప్రపంచకప్ జట్టు):**

**సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.**

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్ 2026 షెడ్యూల్**

**జనవరి 21 - 1వ టీ20: జామ్తా (రాత్రి 7 గంటలకు)**
**జనవరి 23 - 2వ టీ20: రాయ్‌పూర్ (రాత్రి 7 గంటలకు%)**
**%జనవరి 25 - 3వ టీ20: గౌహతి (రాత్రి 7 గంటలకు)**
**జనవరి 28 - 4వ టీ20: విశాఖపట్నం (రాత్రి 7 గంటలకు)**
**జనవరి 31 %-% 5వ టీ20: తిరువనంతపురం (రాత్రి 7 గంటలకు)**

# చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులతో పాటు 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. మరే భారత ఆటగాడు కూడా కనీసం 1000 పరుగులు, 100 వికెట్లు తీయలేదు. సౌతాఫ్రికాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సంగతి తెలిసిందే. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన హార్దిక్.. తొలి 7 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. 16 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని భారత్ తరపున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు.ఈ సిరీస్‌లోనే 100 వికెట్లు మైలురాయి అందుకున్న హార్దిక్ పాండ్యా.. టీ20ల్లో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన తొలి పేస్ ఆల్‌రౌండర్‌గా చరిత్రకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ స్పిన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ 149 వికెట్లు, 2551 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నారు. మలేసియా స్పిన్ ఆల్‌రౌండర్ వీరణ్‌దీప్ సింగ్ 109 వికెట్లతో పాటు 3180 పరుగులు చేయగా.. అఫ్గానిస్థాన్ స్పిన్‌ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ 2147 పరుగులతో పాటు 104 వికెట్లు తీసాడు. జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా 102 వికెట్లతో పాటు 2883 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 101 వికెట్లతో 2002 పరుగులు చేశాడు.ఈ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా(25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సౌతాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బోష్ రెండు వికెట్లు తీయగా.. ఓట్నీల్ బార్ట్‌మన్, జార్జ్ లిండే తలో వికెట్ తీసారు.అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులే చేసి ఓటమిపాలైంది.

# బ్యాంక్ బంపర్ ఆఫర్..

## అన్నింటికంటే ఎక్కువగా 9.25 శాతం వడ్డీ..



చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. కొంత కాలంగా ఎన్నో స్పెషల్ స్కీమ్స్ తెస్తూ వీటిపై సాధారణ డిపాజిట్ల కంటే కూడా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. మరి ఇప్పుడు ఒక బ్యాంకు ఇతర చాలా బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇంకా ఎక్కువ వడ్డీ వస్తోంది. దీంట్లో ఇప్పుడు రూ. లక్ష జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేట్లను వరుసగా పెంచుకుంటూ పోయిన నేపథ్యంలో బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లను పెంచి ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచుతూ కస్టమర్లకు ఉపశమనం కల్పిస్తున్నాయి. 2022 మార్చి నుంచి చూస్తే గతేడాది మే వరకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్ల వరకు పెంచి 6.50 శాతానికి చేర్చింది. ఈ క్రమంలోనే బ్యాంకులు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందిస్తూ వస్తున్నాయి. కొన్ని బ్యాంకులేమో స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్ కూడా ప్రారంభించి ఇంకా ఎక్కువ వడ్డీ అందిస్తున్నాయి. ఇప్పుడు ఒక బ్యాంకు డిపాజిట్లపై అన్నింటికంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ అందిస్తోంది. గరిష్టంగా 9.25 శాతం వడ్డీ ఇస్తుండటం విశేషం. ఈ బ్యాంకు గురించి తెలుసుకుందాం. అదే సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్. రూ. 2 కోట్లకు లోబడిన డిపాజిట్లపై ఈ బ్యాంకులో వడ్డీ రేట్లు ఇప్పుడు చూద్దాం. 2024, మార్చి 1 నుంచి ఈ వడ్డీ రేట్లు అమల్లోకి వచ్చాయి. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు కనిష్టంగా 4 శాతం నుంచి గరిష్టంగా 9.01 శాతం వడ్డీ వస్తోంది. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 4.50 శాతం నుంచి అత్యధికంగా 9.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-14 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు ఈ బ్యాంకులో 4 శాతం వడ్డీ వస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు 4.50 శాతం వడ్డీ వస్తోంది. సాధారణంగానే ప్రతి డిపాజిట్‌పైనా సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఆఫర్ చేస్తోందీ బ్యాంకు. 15-45 రోజుల డిపాజిట్లపై రెగ్యులర్ సిటిజెన్లకు 4.25 శాతం, 46-90 రోజుల పై 4.50 శాతం, 91 రోజుల నుంచి 6 నెలల డిపాజిట్లపై 5 శాతం, 6 నెలల నెలల నుంచి 9 నెలల ఎఫ్‌డీపై 5.50 శాతం వడ్డీ అందుతోంది. 9 నెలల నుంచి ఏడాది లోపు వ్యవధి డిపాజిట్లపై ఈ బ్యాంకులో 6 శాతం వడ్డీ అందుతుండగా.. ఏడాది టెన్యూర్ ఎఫ్‌డీపై 6.85 శాతం వడ్డీ అందుతోంది. ఏడాది నుంచి 15 నెలల ఎఫ్‌డీపై 8.25 శాతం వడ్డీ వస్తోంది. 15 నెలల నుంచి రెండేళ్ల ఎఫ్‌డీపై 8.50 శాతం, రెండేళ్ల నుంచి రెండేళ్ల ఒక రోజు పై 8.60 శాతం వడ్డీ వస్తుండగా.. రెండేళ్ల 2 రోజుల డిపాజిట్‌పై 8.65 శాతం వడ్డీ వస్తుంది. ఇక అత్యధికంగా రెండు సంవత్సరాల ఒక నెల అంటే 25 నెలల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ బ్యాంకు ఎక్కువగా జనరల్ సిటిజెన్స్‌కు 9.01 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ వస్తుంది. ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.

**ఇక్కడ 25 నెలల కాలానికి రూ. లక్ష డిపాజిట్ చేసినట్లయితే జనరల్ సిటిజెన్లకు 9.01 శాతం వడ్డీ రేటు కింద రూ. 18,322 వడ్డీ వస్తుంది మీ చేతికి మొత్తం రూ. 1,18,322 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 9.25 శాతం వడ్డీ రేటు ప్రకారం లక్ష జమ చేసినట్లయితే రూ. 18,810 వడ్డీ వస్తుంది. మీ చేతికి మెచ్యూరిటీకల్లా మొత్తం రూ. 1,18,810 వస్తుంది.**

# 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్.. ఈ 2 బ్యాంకుల్లో 7.25 శాతం వడ్డీ..



మీరు నెల నెలా చిన్న మొత్తాల్లో డబ్బులు పొదుపు చేయాలనుకుంటున్నారా? బ్యాంక్ ఆఫ్ బరోడా సహా మరో బ్యాంకు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్ స్కీమ్ పై గరిష్ఠ వడ్డీ రేటు ఆఫర్ చేస్తున్నాయి. మరి ఇందులో నెలకు రూ. 5 వేలు కడితే మెచ్యూరిటీ తర్వాత ఎంతొస్తుంది? ఓసారి తెలుసుకుందాం. మన దేశంలో సంప్రదాయ పెట్టుబడి మార్గాల్లో నెల నెలా డబ్బులు పొందుపు చేసుకునేందుకు అవకాశం కల్పించే రికరింగ్ డిపాజిట్లు మంచి ప్రజాదరణ పొందాయి. దాదాపు అన్ని బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనూ రికరింగ్ డిపాజిట్ ఖాతా తెరవవచ్చు. తమకు నచ్చిన విధంగా ఇందులో నెల నెల డబ్బులు జమ చేసుకోవచ్చు. మెచ్యూరిటీ తర్వాత ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునేం దుకు ఈ స్కీమ్ ఉపయోగపడుతుంది. అయితే, మంచి వడ్డీ రేటు కల్పించే బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవడం ద్వారా అదనపు ప్రయోజనం పొందవచ్చు. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. సాధారణంగా ఆర్‌డీ డిపాజిట్ టెన్యూర్లు ఏడాది నుంచి 10 ఏళ్ల వరకు ఉంటాయి. నెల నెల స్థిరమైన నగదు జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఇందులో వచ్చే వడ్డీ పై ట్యాక్స్ ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఈ వడ్డీ ఆదాయం అనేది మీ పన్ను ఆదాయానికి జమ చేయడం జరుగుతుంది. దీని ప్రకారం మీ పన్ను శ్లాబులు నిర్ణయిస్తారు. అయితే, ప్రస్తుతం బ్యాంకులు 3 ఏళ్ల రికరింగ్ డిపాజిట్లపై 6.25 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా 3 ఏళ్ల ఆర్‌డీ స్కీమ్‌పై గరిష్ఠంగా 7.25 శాతం వడ్డీ అందిస్తోంది. దీని ప్రకారం నెలకు రూ.5 వేల చొప్పున జమ చేసుకుంటూ వెళ్తే 7.25 శాతం వడ్డీ రేటుతో.. 3 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ.2,01,474 వరకు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే, మీరు జమ చేసే డబ్బుల ఆధారంగానే మీకు వచ్చే రాబడి అనేది ఆధారపడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఎక్కువ మొత్తంలో జమ చేస్తే పెద్ద మొత్తంలో కార్పస్ ఏర్పడుతుంది. మరోవైపు.. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ 3 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ కలిగిన రికరింగ్ డిపాజిట్ ఖాతాలపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. మీరు యాక్సిస్ బ్యాంకులో 3 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుని నెల నెలా రూ.5 వేల చొప్పున డిపాజిట్ చేసినట్లయితే.. మీకు మెచ్యూరిటీ తర్వాత 7.10 శాతం వడ్డీ రేటుతో మొత్తం కార్పస్ రూ.2,01,002 అందుతాయి. అలాగే మరో ప్రైవేట్ రంగ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంకులు 3 ఏళ్ల టెన్యూర్ గల ఆర్‌డీ ఖాతాపై 7 శాతం వడ్డీ రేట్లు కల్పిస్తున్నాయి. ఈ మూడు బ్యాంకుల్లో మీరు నెలకు రూ.5 వేల చొప్పున రికరింగ్ డిపాజిట్ ఖాతాలో జమ చేసినట్లయితే మెచ్యూరిటీ తర్వాత మీ చేతికి రూ.2,00,688 వరకు అంతే అవకాశం ఉంది.

# సుకన్య సమృద్ధి, సహా ఈ స్కీమ్ 100 శాతం ట్యాక్స్ ఫ్రీ..



మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ ఆదా చేసుకోవాలని భావిస్తున్నారా? అయితే, ఇది మీకోసమే. సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సహా మరో పథకం పూర్తిగా 100 శాతం ట్యాక్స్ ఫ్రీ. అంటే మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టక్కర్లేదు. వీటికి స్టేటస్ కల్పించింది కేంద్ర ప్రభుత్వం. 3 రకాలుగా ఏ విధంగా బెనిఫిట్స్ ఉంటాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. ప్రస్తుత ఆర్థిక ఏడాదికి సంబంధించి పన్ను ఆదా పెట్టుబడులు చేసేందుకు మార్చి 31, 2024 వరకు మాత్రమే అవకాశం ఉంది. పాత పన్ను విధానంలోనే కొనసాగాలను భావిస్తున్న వారికి ఇది చాలా కీలకమైన అంశంగా చెప్పవచ్చు. పాత పన్ను విధానం ఎంచుకున్న వారు పన్ను ఆదా పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. వాటి ద్వారా ట్యాక్స్ ఆదా చేసుకోవచ్చు. అయితే, ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా రకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. అయితే, అన్నింటిలో పూర్తి స్థాయిలో పన్ను ఆదా చేసుకోవడం అనేది కుదరదు. పెట్టుబడులు ప్రారంభించినప్పుడు మినహాయింపులు లభించినా వాటిపై వచ్చే వడ్డీ ఆదాయం, మెచ్యూరిటీ అమౌంట్ పై ట్యాక్స్ కట్టాల్సి రావచ్చు. అలాగే పెట్టుబడి పెట్టే పద కాల్లోని లాక్ ఇన్ పీరియడ్, ప్రీ మెచ్యూర్ విత్ డ్రా రూల్స్, వడ్డీపై పన్ను, మెచ్యూరిటీ అమౌంట్ వంటివి చూసుకోవాల్సి ఉంటుంది. పన్ను పరిధిలోకి వచ్చే రిటర్న్స్ మీ ఆదాయంతో కలిసి అధిక పన్ను శ్లాబుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో ట్యాక్స్ ఫ్రీ పెట్టుబడులు చేయడం మంచిది. 100 శాతం ట్యాక్స్ ఫ్రీ అందిస్తున్న 3 పథకాలు అందుబాటు లో ఉన్నాయి. వీటికి స్టేటస్ కల్పిస్తోంది కేంద్ర సర్కార్. అంటే పెట్టిన పెట్టుబడి, దానిపై వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ మూడింటికి ఎలాంటి ట్యాక్స్ అనేది ఉండదు. పూర్తిగా ట్యాక్స్ ఫ్రీ. అంటే వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మీరు ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టాల్సిన పని లేదు. అవే సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్. వాటి గురించి మనం తెలుసు కుందాం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపులు పొంద వచ్చు. అలాగే ఈ స్కీమ్ కేటగిరీ లోకి వస్తుంది. దీంతో ఇన్వెస్టర్ తమ పెట్టుబడి అమౌంట్ పై ట్యాక్స్ క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే పెట్టుబడిపై వచ్చే వడ్డీ ఆదాయంపై ఎలాంటి ట్యాక్స్ ఉండదు. దీంతో పాటు మెచ్యూరిటీపైనా ట్యాక్స్ అనేది వర్తించదు. అలాగే కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది కాబట్టి రిస్క్ అనేది ఉండదు. ప్రస్తుతం ఈ స్కీమ్ లో 7.1 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది కేంద్రం. దీర్ఘకాలంలో ఈ స్కీమ్ ద్వారా కోటికిపైగా జమ చేసుకునే వీలుంటుంది. ఇందులో గరిష్ఠంగా ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. బేటీ బచావో, బేటీ పడావో స్కీమ్ లో భాగంగా ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. 10 ఏళ్లలోపు బాలికల పేరుపై ఈ ఖాతా తెరవవచ్చు. ఇందులో ఏడాదికి రూ.1.5 లక్షల వరకు ఇన్వెస్ట్ చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం ఇందులో వడ్డీ రేటు 8.2 శాతంగా ఉంది. దీని లాకిన్ పీరియడ్ 21 ఏళ్లుగా ఉంటుంది. అంటే కుమార్తె పెళ్లి నాటికి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే వీలుంటుంది. ఈ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంది. పెట్టు బడిపై పన్ను మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే వడ్డీ, మెచ్యూరిటీ అమౌంట్ పైనా ఎలాంటి ట్యాక్స్ ఉండదు. ఉద్యోగులు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ సిస్టమ్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. తమ నెలవారి వేతనం నుంచి 12 శాతం చొప్పున ఈపీఎఫ్ లో జమ చేయాలి. అంతే సమానంగా కంపెనీలు సైతం ఈపీఎఫ్ కు జమ చేస్తాయి. ఉద్యోగి కంట్రిబ్యూ షన్ అనేది సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తుంది. అంటే గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపు పొందవచ్చు. అలాగే ఈపీఎఫ్ కి ఎక్కువ కంట్రిబ్యూట్ చేయాలను కుంటే వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ ఎంచు కోవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంది. ఉద్యోగి రిటైర్మెంట్ వరకు లాకిన్ పీరియడ్ అనేది ఉంటుంది. ఈపీఎఫ్ స్కీమ్ సైతం స్టేటస్ కలిగి ఉంటుంది. అయితే, 2021-22 ఆర్థిక ఏడాది నుంచి కొత్త రూల్స్ అమలులోకి వచ్చాయి. ఒక ఏడాదిలో ఈపీఎఫ్, వీపీఎఫ్ కి చేసే కంట్రిబ్యూషన్ రూ.2.5 లక్షలు దాటితే దానిపై వచ్చే వడ్డీకి ట్యాక్స్ వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి. మరోవైపు.. 2020-21 నుంచి ఈపీఎఫ్, నేషనల్ పెన్షన్ సిస్టమ్, సూపర్ యాన్యూవేషన్ ఫండ్స్ వార్షిక ఫండ్ రూ.7.5 లక్షలు దాటితే వడ్డీపై ట్యాక్స్ పడుతుంది.

# అడపాదడపా ఉపవాసంతో గుండెపోటు మరణాల ముప్పు!




ఉపవాసం ఆరోగ్యానికి మంచిందని, ముఖ్యంగా బరువు తగ్గడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని అంటారు. బరువు తగ్గించేందుకు చేసే ఉపవాసం ప్రతీ రోజూ 8 గంటల విరామ వ్యవధితో 16 గంటల పాటు ఉపవాసం చేస్తుంటారు. రాత్రి 8 నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎటువంటి ఆహారం తీసుకోరు. ప్రస్తుతం ఈ విధానం చాలా పాపులర్ అయ్యింది. ఈ అడపాదడపా ఫాస్టింగ్ వల్ల ముప్పు ఉందని చెబుతోంది. బరువు తగ్గడానికి అనుసరించే అడపాదడపా ఉపవాసం సురక్షితమేనా? అంటే కాదని అంటోంది తాజా అధ్యయనం ఒకటి. భోజన సమయాలను రోజుకు కేవలం ఎనిమిది గంటల వ్యవధికి పరిమితం చేయడం వల్ల గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం 91% పెరుగుతుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం పేర్కొంది. సోమవారం ప్రచురించిన అధ్యయన ఫలితాల ప్రకారం.. శాస్త్రవేత్తలు స్టడీ ప్రోటోకాల్ వివరాల గురించి ఊహాగానాలు చేశారు. నివేదిక విడుదలకు విడుదలకు ముందు ఇతర నిపుణులను సమీక్షించినట్టు ఏహెచ్ఏ పేర్కొంది. బరువు తగ్గడానికి ఉద్దేశించిన జీవనశైలిలో అడపాదడపా ఉపవాసం ప్రస్తుతం ప్రముఖంగా వినిపిస్తోంది. కొత్త తరం ఔషధాలు సైతం బరువు తగ్గడానికి సహకరిస్తాయనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఉపవాసం గుండెపోటు మరణాలకు దారితీస్తుందనే అధ్యయన నివేదికపై కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాలపరిమితితో కూడిన ఆహారం క్యాలరీలను తగ్గించే సాధనంగా ప్రసిద్ధి చెందింది అని యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లోని హ్యూమన్ మెటబాలిజం ఎమెరిటస్ ప్రొఫెసర్ కీత్ ఫ్రాయిన్ తెలిపారు. 'ఈ విధానం ప్రభావంపై దీర్ఘకాలిక అధ్యయనాలు అవసరం.. కానీ ఈ ఫలితాలు చాలా ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు' అని వ్యాఖ్యానించారు. షాంఘై జియావో టోంగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన విక్టర్ జాంగ్ నేతృత్వంలోని పరిశోధకులు.. అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌కు చెందిన నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వేలో పాల్గొన్న సుమారు 20,000 మంది డేటాను విశ్లేషించారు. ఈ అధ్యయనం 2003 నుంచి 2019 వరకు మరణాల డేటా, సర్వేలోని అంశాలకు సమాధానాలను పరిశీలించింది. రెండు రోజుల కిందట ఏం తిన్నారనేది తెలుసుకోడానికి ప్రశ్నావళిలో భాగం చేశారు. అయితే, ఇందులో లోపాలకు అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. అధ్యయనంలో పాల్గొన్నవారిలో సగం మంది పురుషులు కాగా.. వారి సగటు వయస్సు 48 ఏళ్లు. 'అడపాదడపా ఉపవాసాన్ని ఎంతకాలం కొనసాగించారనేది స్పష్టంగా తెలియలేదు.. అయినప్పటికీ వారు దానిని అనుసరించారని పరిశోధకులు భావించారు' జాంగ్ తెలిపారు. 'ఉపవాసం పాటించినవారిలో అధిక బీఎంఐ, ఆహార అభద్రత కలిగిన యువకులే ఎక్కువగా ఉన్నారు... స్వీయ నివేదికల ఆధారంగా వారికి రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తక్కువగా ఉంది... డేటా విశ్లేషణలో అన్ని అంశాలను మేము నియంత్రించాం.. అయితే ఆహారం తీసుకునే వ్యవధిని 8 గంటలకు పరిమితం చేయడం, గుండెపోటు మరణాల మధ్య సానుకూల సంబంధం ఉంది' అని జాంగ్ చెప్పారు.

# ఒకేసారి రెండు వైమానిక దాడులు చేపట్టిన పాకిస్థాన్..

పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఒకేసారి 2 ప్రాంతాల్లో ఎయిర్ స్ట్రైక్స్ నిర్వహించింది. పాకిస్థాన్ భూభాగంలో జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా ఈ ఎయిర్ స్ట్రైక్స్‌కు దిగింది. ఈ ఘటనలో మహిళలు, చిన్నారులు 8 మంది ప్రాణాలు కోల్పోయారు. పాక్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. ఈ క్రమంలోనే పాక్ వైమానిక దాడులకు దిగడం గమనార్హం. తాలిబన్ల ఆక్రమణలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ విరుచుకుపడింది. వైమానిక దాడులతో ఆఫ్ఘన్ భూభాగాన్ని వణికించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై ఎయిర్ స్ట్రైక్స్ చేసిన పాక్.. మొత్తం 8 మందిని బలి తీసుకుంది. ఇందులో ఐదుగురు మహిళలు కాగా.. మరో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడుల విషయాన్ని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలోనే తమ భూభాగంలోకి చొచ్చుకువచ్చి దాడులు చేయడాన్ని.. తమ దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండించింది. అయితే గత కొన్ని రోజులుగా పాకిస్థాన్‌లో జరుగుతున్న ఆత్మాహుతి దాడులకు ప్రతీకారంగానే ఆఫ్ఘనిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు పాకిస్థాన్ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులకు తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం ఇస్తోందనే కారణంతో అఫ్గానిస్థాన్‌పై పాకిస్థాన్ సోమవారం ఈ వైమానిక దాడులు చేసింది. మొత్తం రెండు దాడుల్లో ముగ్గురు పిల్లలు సహా ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఈ చర్యను తాలిబన్ ప్రతినిధి జబియుల్లా ముజాహిద్ ఖండిస్తూ.. తమ దేశ సార్వభౌమత్వాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇస్లామిక్ ఎమిరేట్ ఆఫ్ అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం విషయంలో ఏమాత్రం రాజీ పడదని.. పాకిస్థాన్ స్వదేశంలో ఉగ్రవాదాన్ని అణచివేయలేక తమను నిందించడం కరెక్ట్ కాదని జబియుల్లా ముజాహిద్ పేర్కొన్నారు. పాక్ ప్రభుత్వంలోనే అసమర్థత నెలకొందని.. ఇలాంటి వైమానిక దాడులకు తీవ్ర పరిణామాలు ఉంటాయని.. వాటిని అదుపుచేయడం పాక్ వల్ల కాదని జబియుల్లా ముజాహిద్ హెచ్చరించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తూర్పు ప్రావిన్స్‌లోని ఖోస్ట్, పాక్తిక ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పాకిస్థాన్ రెండు ఎయిర్ స్ట్రైక్స్ చేసింది. ఇక ఇప్పటికే పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. తాజాగా పాక్ వైమానిక దాడులు చేయడం రెండు దేశాల మధ్య మరింత తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. అయితే ఈ ఎయిర్ స్ట్రైక్స్‌పై ఇప్పటివరకు పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. మూడు రోజుల క్రితం పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో భారీ ఆత్మాహుతి దాడి చోటు చేసుకుంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ఏడుగురు సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనే ఆ భద్రతా సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించిన సందర్భంగా పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ స్పందించారు. ఈ ఆత్మాహుతి దాడిలో అమరులైన తమ దేశ వీరుల త్యాగాలు వృథాగా పోవని.. ఖచ్చితంగా ప్రతీకారం ఉంటుందని ఆసిఫ్ అలీ జర్దారీ ప్రతిజ్ఞ చేశారు. టీటీపీ ఉగ్రవాదులే ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు పాక్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఈ టీటీపీ ఉగ్రవాద సంస్థను ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచే నడిపిస్తున్నారని పాక్ భావిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆఫ్ఘనిస్థాన్‌లోని రెండు ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకుపడింది.

# పతంజలి ప్రకటనలపై సుప్రీంకోర్టు సీరియస్.. బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసు



కరోనా కట్టడిలో ఆధునిక వైద్యం విఫలమైందని, అదో పనికిమాలిందంటూ యోగా గురు రాందేవ్ మూడేళ్ల కిందట చేసిన వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయితే, ఆధునిక వైద్యంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు రూ.1,000 కోట్ల పరువు నష్టం చెల్లించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అల్లోపతిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఆయనపై కేసు దాఖలు చేయగా.. ప్రస్తుతం సుప్రీంకోర్టు దీనిపై విచారణ సాగిస్తుంది. ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్‌కి చెందిన పతంజలి సంస్థ వ్యాపార ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొంటూ బాబా రాందేవ్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసింది. న్యాయస్థానం ముందు విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. పతంజలి ఆయుర్వేదం, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణన్ ధిక్కార చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయనందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పేర్కొంది. యోగా గురువు రాందేవ్, బాలకృష్ణన్‌లు తమ ముందు హాజరుకావాలని, కంపెనీ ఉత్పత్తుల ప్రకటనలు, వాటి ఔషధ ప్రభావానికి సంబంధించిన ధిక్కార చర్యలపై స్పందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వ్యాక్సినేషన్ డ్రైవ్, ఆధునిక ఔషధాలకు వ్యతిరేకంగా రామ్‌దేవ్ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ సందర్భంగా పతంజలి వ్యవస్థాపకుడిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నవంబర్ 2023లో పతంజలి ఆయుర్వేద్ తన ప్రకటనలలో 'తప్పుడు' వాదనలు చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. అటువంటి పద్ధతులను ఆశ్రయించినందుకు ఆ సంస్థకు జరిమానా విధిస్తామని హెచ్చరించింది. 'పతంజలి ఆయుర్వేదం అన్ని తప్పుడు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు తక్షణమే నిలిపివేయాలి.. ఈ కోర్టు అటువంటి ఉల్లంఘనలను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది.. ఒక నిర్దిష్టమైన వ్యాధిని నయం చేయగలదని తప్పుడు ప్రకటన చేసిన ప్రతి ఉత్పత్తిపై రూ. 1 కోటి వరకు జరిమానా విధించడాన్ని పరిశీలిస్తాం' అని ధర్మాసనం తేల్చిచెప్పింది. కాగా, కరోనా వైరస్ కట్టడిలో ఆధునిక వైద్యం విఫలమైందని, అదో పనికిమాలిందంటూ బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. ఐఎంఏ సైతం ఆయనపై రూ.1,000 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. విమర్శలు రావడంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, వివరణ ఇచ్చారు.. తాను ఉద్దేశపూర్వకంగా అలా అనలేదు, వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్‌ను చదివి వినిపించానని తప్పించుకునే ప్రయత్నం చేశారు.

# ప్రపంచంలోనే పొడవైన దోశ ఇది..

దోశలతో దక్షిణ భారతీయులకు విడదీయరాని అనుబంధం ఉంది. ముఖ్యంగా తెలుగు వారికి మరింత ఇష్టమైన అల్పాహారం ఇది. దోశ అంటే గుండ్రని ఆకారం ఉంటుంది. కానీ, ఓ హోటల్ ఏకంగా 100 అడుగుల కంటే ఎక్కువ దోశను తయారుచేసింది. భారతీయులు ముఖ్యంగా దక్షిణాది అల్పాహారంలో దోశకు ప్రత్యేక స్థానం ఉంది. సాధారణంగా దోశను మినపపిండి, బియ్యం పిండితో తయారు చేస్తారు. వీటిల్లో పేపర్ దోశ నుంచి పన్నీర్ దోశ ఇలా 100 వరకూ వైరైటీలు ఉన్నాయి. పెనంపై నెయ్యి వేసి కాల్చిన దోశను పల్లీ చట్నీ లేదా కొబ్బరి చట్నీతో తింటే ఆహా ఆ రుచి అమోఘం. ఇదిలా ఉండగా, ఓ హోటల్ భారీ దోశను తయారుచేయగా.. దానికి గిన్నిస్ రికార్డుల్లో చోటుదక్కింది. బెంగళూరులోని ప్రముఖ సంస్థ ఎంటీఆర్ ఫుడ్స్ 123 అడుగుల పొడవైన అతిభారీ దోశను తయారుచేసింది. తమ సంస్థ ఏర్పడి 100 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ భారీ దోశను రూపొందించడం విశేషం. మొత్తం 75 మంది చెఫ్‌లు ఈ దోశ తయారీలో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ ప్రపంచంలోనే అతి పెద్ద దోశ పొడవు 54 అడుగులు. ప్రస్తుతం ఎంటీఆర్ దానికి రెట్టింపులో దోశను తయారు చేసింది. ఈ దోశ తయారీకి చెఫ్ రెగి మాథ్యూ నాయకత్వం వహించారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒక చారిత్రాత్మక మైలురాయిని ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉంది.. 123.03 అడుగుల పొడవైన దోశను తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ టైటిల్ సాధించి 100వ వార్షికోత్సవాన్ని సగర్వంగా జరుపుకుంటున్నాం! మార్చి 15, 2024న బెంగళూరులోని ఎంటీఆర్ ఫ్యాక్టరీలో ఈ స్మారక విజయం జరిగింది.. దోశ తయారీలో పాల్గొన్న ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ధన్యావాదాలు.. రుచి, రికార్డులను బద్దలుకొట్టిన శతాబ్దపు సంప్రదాయం ఇది' అని క్యాప్షన్ పెట్టాడు.

# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..




ప్రావిడెంట్ ఫండ్ నుంచి మీరు డబ్బులు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, వెంటనే తీసుకోండి. తాజాగా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో తీసుకొచ్చిన విత్ డ్రా ఫెసిలిటీని ఆపేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. కోవిడ్ మహమ్మారి విజృంభించిన క్రమంలో కోవిడ్ అడ్వాన్సెస్ పేరుతో తమ రిటైర్మెంట్ ఫండ్ నుంచి కొంత తీసుకునేందుకు తెచ్చిన విత్ డ్రా ఫెసిలిటిని నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఈపీఎఫ్ఓ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, ఎవరైనా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలని భావిస్తే వెంటనే తీసుకోవడం మంచిది. ఈ విషయంపై ఈపీఎఫ్ఓ అధికారిక ప్రకటన వచ్చినట్లయితే ఆ తర్వాత తీసుకోవడం కుదరదు. 2020 ఏడాదిలో కరోనా వైరస్ మన దేశంలో విజృంభించింది. దీంతో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపీఎఫ్ తమ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి రెండు సార్లు డబ్బులు తీసుకునేందుకు కోవిడ్ విత్ డ్రా ఫెసిలిటీ తీసుకొచ్చింది. ఈ మేరకు 2020, మార్చిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన లో భాగంగా ఈ ఫెసిలిటీ తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ.. ఎంప్లాయిమెంట్ ఇన్ ఎప్లాయింస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ 1952 లో కీలక మార్పులు చేసింది. ప్యారాగ్రాఫ్ 68ఎల్ లోని సబ్ ప్యారా 3 లో సవరణలు చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. మూడు నెలల పాటు ప్రాథమిక వేతనాలు, డియర్ నెస్ అలవెన్స్‌ల మేరకు లేదా ఈపీఎఫ్ ఖాతాల సభ్యుని క్రెడిట్ లో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు ఏది తక్కువైతే అది తీసుకునేందుకు అవకాశం కల్పించారు.

అక్టోబర్‌లో 15. 29 లక్షల కొత్త ఖాతాలు.. ఈ ఏడాది అక్టోబర్ నెలలో కొత్తగా 15. 29 లక్షల పీఎఫ్ ఖాతాలు తెరిచినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 18. 22 శాతం అధికమని పేర్కొంది. ఈ మేరకు డిసెంబర్ 20వ తేదీన పేరోల్ డేటా విడుదల చేసింది. అలాగే అక్టోబర్, 2023 లో మొత్తం 7. 72 లక్షల మంది కొత్త సభ్యులు ఈపీఎఫ్ఓకు చెందిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కిందకు వచ్చినట్లు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఇది 6. 07 శాతం అధికమని పేర్కొంది.

# నోటీసులు పంపిస్తున్న ఐటీ శాఖ..




ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బిగ్ అలర్ట్. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌కు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కి అడ్వైజరీలు పంపిస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో వివరాలు సరిపోలకుండా అన్న వారికి ఈ అడ్వైజరీలు వస్తున్నట్లు ఐటీ శాఖ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. మరి మీకూ వచ్చాయేమో తెలుసుకోండి.

పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ చేసినప్పుడు తెలిపిన వివరాలకు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కు అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల నుంచి వచ్చిన వివరాలు సరిపోలకపోయినట్లయితే వారికి ఈ అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. రిపోర్టింగ్ ఎంటిటీల్లో బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, స్టాక్ మార్కెట్ ప్లేయర్స్, మ్యూచువల్ ఫండ్లు, ప్రాపర్టీ రిజిస్ట్రార్స్ వంటివి ఉన్నాయి.

'ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసిన తర్వాత వాటిని సెంట్రల్ ప్రాసింగ్ సెంటర్ ప్రాసెసింగ్ చేస్తుంది. అందులో ఏదైనా తప్పులు లేదా వడ్డీ రేట్లు, హౌస్ ప్రాపర్టీ ఆదాయం, టీడీఎస్ క్రెడిట్ క్లెయిమ్‌లో తేడాలు వంటివి గుర్తించినప్పుడు ఆయా ట్యాక్స్ పేయర్స్‌కు ఈ అడ్వైజరీ పంపిస్తున్నాం. ట్యాక్స్ పేయర్స్‌కు పంపిస్తున్నది నోటీసులు మాత్రం కాదు. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల ద్వారా వచ్చిన సమాచారంలో తేడాలు గమనించినప్పుడు అలాంటి వారికి ఈ అడ్వైజరీలు అందిస్తున్నాం.' అని ట్యాక్స్ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్స్‌కు అందిస్తున్న ఈ సమాచారం లక్ష్యం.. ఐటీ డిపార్ట్‌మెంట్ కంప్లయన్స్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాన్ని అందించడానికి వారికి అవకాశం కల్పించడమేనని ఐటీ విభాగం తెలిపింది. అవసరమైతే ఇప్పటికే దాఖలు చేసిన వారి రిటర్నులను సవరించడం లేదా దాఖలు చేయకపోతే రిటర్నును దాఖలు చేయడం వంటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ట్యాక్స్ పేయర్స్ తమకు అందిన అడ్వైజరీ ప్రకారం స్పందించాలని కోరింది.

అడ్వైజరీ వస్తే ట్యాక్స్ పేయర్స్ ఏం చేయాలి?
పన్ను చెల్లింపుదారులు అడ్వైజరీ అందినట్లయితే వారు సంబంధిత ఐటీ శాఖ పోర్టల్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించాలి. అవసరమైతే రివైజ్డ్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. ఒక వేళ ఇప్పటివరకు ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయకపోతే ఇప్పుడు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ బిలెటెడ్ రిటర్న్స్ ఫైల్ చేసేందుకు ఈ ఆర్థిక ఏడాదికి 2023-24 కోసం డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.




# ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం..

దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజు రోజుకు కొత్త కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు కరోనా బారిన పడకుండే ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ జేఎన్1 భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వైరస్ బారినపడకుండా తగు చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా, వృత్తి పరమైన వృద్ధి కోసం ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన పని ప్రదేశాన్ని కల్పించనున్నట్లు పేర్కొంది. 'గత నవంబర్ నెల నుంచి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్న ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వస్తున్నారు. ప్రస్తుతం కరోనా మళ్లీ పెరుగుతున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆఫీసుల్లో అన్ని రకాల అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పని వాతావరణాన్ని కల్పిస్తున్నాం.' అని విప్రో ఓ ప్రకటనలో తెలిపింది. మన దేశంలో డిసెంబర్ 23వ తేదీన ఒక్క రోజులోనే కొత్తగా 752 కరోనా కేసులు వచ్చాయి. 2023, మే 21 తర్వాత చూసుకుంటే ఒక్క రోజులే నమోదైన కరోనా కేసుల సంఖ్య ఇదే అత్యధికం. మే 21వ తేదీన ఒక్క రోజులోనే 3,420 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ డేటా సూచిస్తోంది.

మరోవైపు.. కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో మరోసారి ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా వంటివి సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎలాంటి వివరాలు బయటకు రాలేదు. ఆదివారం వరకం కొత్త వేరియం జేఎన్1 సబ్ వేరియంట్ కేసులు మొత్తం 63 నమోదయ్యాయి. అందులో ఒక్క గోవాలోనే 34 వచ్చాయి. అలాగే మహారాష్ట్రలో 9, కర్నాటకలో 8, కేరళలా 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కొత్త వేరియంట్ కేసులు వచ్చినట్లు తెలుస్తోంది.




# ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు దెబ్బ మీద దెబ్బ..

భారత్‌లోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. ఇప్పటికే ఆర్థిక మాంద్యం దెబ్బకు ఐటీ కంపెనీలు తీవ్ర అనిశ్చితిలో చిక్కుకుపోగా.. లాభాదాయాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఇప్పుడు బిలియన్ డాలర్ల డీల్ రద్దు కావడంతో ఇన్ఫోసిస్ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.. అన్న చందంగా తయారైంది. ఇన్ఫోసిస్ సంస్థకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లయింది.

ఇప్పటికే ఒక భారీ ప్రాజెక్ట్ రద్దు అయి ఐటీ రంగంలో హాట్ టాపిక్‌గా మారిన ఇన్ఫోసిస్‌కు మరో షాక్ తగిలింది. కృత్రిమ మేధ ప్రాజెక్ట్ రద్దు అయిందన్న వార్తలతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ సుమారు రూ. 7200 కోట్లు పతనమైంది. డిసెంబర్ 26న స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్లు క్షీణించాయి. దీంతో ఇన్ఫీ మార్కెట్ క్యాప్ ఒక్కరోజే రూ. 7200 కోట్లకుపైగా తగ్గింది. గత సెషన్లో మార్కెట్ ముగిసే సమయంలో ఇన్ఫోసిస్ షేరు ధర రూ. 1562తో పోలిస్తే 1.12 శాతం తగ్గి రూ. 1544 వద్ద ముగిసింది. హించనటువంటి కార్పొరేట్ పరిణామాల నేపథ్యంలో అత్యంత బలమైన ఐటీ రంగ సంస్థలు కూడా బలహీ నంగా ఉండటం.. ప్రస్తుత ఐటీ మార్కెట్‌కు పరిస్థితికి అద్దం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు.

షేరు పతనం ఎందుకు?
ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షీణతకు ఒక అంతర్జాతీయ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు అవ్వడమే అని తెలుస్తోంది. ఇన్ఫోసిస్ 15 సంవత్సరాల పాటు కంపెనీ ప్లాట్‌ఫామ్స్, కృత్రిమ మేధ సొల్యూషన్స్‌పై పని చేసేందుకు ఒక అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్థిక మాంద్యం భయాలు, మార్కెట్లలో అనిశ్చితి కారణంగా తాజాగా 1.5 బిలియన్ డాలర్ల ( భారత కరెన్సీలో రూ. 12,450 కోట్లు) విలువైన ఒప్పందాన్ని సదరు కంపెనీ రద్దు చేసుకుంది.

అప్రమత్తంగా ఇన్వెస్టర్లు..
ఈ డీల్ రద్దు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తం అయ్యారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ ఇన్ఫోసిస్ షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్న అంచనాలతో మదుపరులు షేర్లను విక్రయించారు. ఇన్ఫీ కొత్త తరం టెక్నాలజీల్లోకి విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని చాలా మంది ఊహించారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో ఇన్ఫీ ఆదాయ మార్గాలు, వృద్ధి అంచనాలపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపింది.

# సైనిక అభిమానులకు చైనా వార్నింగ్

పొరుగు దేశం చైనా.. తన సైనిక ఆయుధాలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను సోషల్ మీడియా వేదికల్లో కొందరు పోస్ట్ చేస్తున్నట్టు గుర్తించింది. దీంతో ఇవి దేశ భద్రతకు ప్రమాదకరమని, ఇటువంటి చర్యల వల్ల శత్రువులకు సులువుగా మన ఆయుధాల వివరాలు, స్థావరాల గురించి సమాచారం అందుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనా నిఘా వర్గాలు కీలక ప్రకటన చేశాయి. ఫోటోలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

దేశంలోని సున్నితమైన సైనిక పరికరాల ఫోటోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయవద్దని, అవి జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తాయని సైనిక ఔత్సాహికులను చైనా హెచ్చరించింది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. వియ్‌చాట్‌లో చైనా కౌంటర్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఈ హెచ్చరికను పోస్ట్ చేసింది. వందల మిలియన్ల మంది యూజర్లు ఉన్న వీబో వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సున్నితమైన సైనిక పరికరాల గురించి పెద్ద ఎత్తున సమాచారం వ్యాప్తి చెందుతుందనే ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపింది. తన బలగాలను చైనా వేగంగా ఆధునీకరిస్తున్నందున ఈ ఫోటోలు సాధారణ సైట్‌గా మారాయి.

'ఇది మంచి అభిరుచి.. కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది ఔత్సాహికులు జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా పొందడం, వాటిని ఇంటర్నెట్‌లో ప్రసారం చేయడం ద్వారా జాతీయ సైనిక భద్రతను తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్నారు' అని చైనా ప్రభుత్వ భద్రతా మంత్రిత్వ శాఖ వీచాట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది.



'సైనిక విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, జాతీయ రక్షణ,సైనిక పారిశ్రామిక విభాగాలపై దృష్టి సారించి.. వారు నిర్దేశించిన మార్గాల్లో ప్రయాణించే ఫెర్రీలు లేదా విమానాలల్లో టెలిఫోటో లెన్స్‌లు లేదా డ్రోన్‌లతో రహస్యంగా ఫోటో తీశారు' గూఢచారి సంస్థ తెలిపింది. మొదటిసారి లేదా అప్పుడప్పుడు నేరస్థులు హెచ్చరికను మాత్రమే అందుకుంటారు కానీ నియమాన్ని ఉల్లంఘించి పునరావృతం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది' అని ఏజెన్సీ స్పష్టం చేసింది. ఈ ఫోటోలు విమాన వాహక నౌకల వంటి సైనిక పరికరాలలో సాంకేతిక వివరాలను, పురోగతిని బహిర్గతం చేయగలవని.. పోరాట ప్రభావాన్ని విశ్లేషించడానికి ప్రత్యర్థి దళాలు ఉపయోగించవచ్చని హైలెట్ చేసింది. స్థావరాలు, సైనిక పరికరాల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా రక్షణ ప్రణాళికను ప్రభావితం చేస్తుంది అని పేర్కొంది.

సైనిక పరికరాలను రహస్యంగా చిత్రీకరించడానికి టెలిఫోటో లెన్స్‌లు, డ్రోన్‌ల వంటి ప్రొఫెషనల్ పరికరాలను ఉపయోగించిన నేరస్థులకు శిక్ష తప్పదని హెచ్చరించినట్టు నివేదిక తెలిపింది. 2021లో ఫుజియాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రహస్యంగా చిత్రీకరించిన ఓ వ్యక్తికి దేశ రహస్యాలను అక్రమంగా పొందారనే ఆరోపణలతో చైనా జైలు శిక్ష విధించింది.

# పొగమంచుతో హైవేపై రోడ్డు ప్రమాదం..


ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే స్థానికులు ఏం చేస్తారు. ఆ ప్రమాదానికి గురైన వాహనాల నుంచి గాయపడిన వారిని బయటికి తీసి.. ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడుతారు. ఘటనకు సంబంధించిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. అయితే ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఓ వైపు.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఆ వాహన డ్రైవర్ తీవ్ర దుఃఖంలో ఉండగా.. స్థానికులు మాత్రం అందులో నుంచి కోళ్లను ఎత్తుకెళ్లారు.

ఉత్తర భారతంలో చలి పులి భయపెడుతోంది. ఉదయం అయినా దట్టమైన పొగమంచు వీడటం లేదు. ఈ క్రమంలోనే రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇవాళ ఉదయం కొన్ని వాహనాలు ఢీకొన్నాయి. అయితే ఈ వాహనాల్లో ఓ కోళ్ల వ్యాన్ కూడా ఉంది. అయితే ఓ వైపు ప్రమాదం జరిగి.. ఆ వాహనదారులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. మరోవైపు.. స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. వ్యాన్ నుంచి కోళ్లను ఎత్తుకెళ్లిపోయారు. వ్యాన్ డోర్లను పగలగొట్టి మరీ స్థానిక ప్రజలు కోళ్లను ఎత్తుకెళ్లడం తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోను అక్కడే ఉన్న ఓ వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం పలు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. అయితే ఆ వాహనాల్లో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రక్కు కూడా ఉంది. అయితే అది గమనించిన వాహనదారులు, స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను తాళాలు పగలగొట్టి మరీ ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. ఇక కొందరు అయితే ఒకేసారి నాలుగైదు కోళ్లను చేతిలో పట్టుకుని పారిపోయారు. మరికొందరు ఏకంగా సంచుల్లో వేసుకుని అక్కడి నుంచి జారుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఆ ట్రక్కు డ్రైవర్.. తన వాహనం నుంచి కోళ్ళు ఎత్తుకెళ్లద్దని వారికి విజ్ఞప్తి చేసినా.. ఎవరూ వినలేదు. అయితే ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆగ్రా నుంచి కాస్గంజ్‌కు వెళ్తున్న ఓ కోళ్ల ట్రక్కు ఢిల్లీ సమీపంలోని జర్నా నాలా వద్ద దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో కోళ్లను తరలించే ట్రక్కు ఉంది. దాని డ్రైవర్ సునీల్ కుమార్ గాయపడగా.. తనను కాపాడాలని కేకలు వేశాడు. అయితే అది పట్టించుకోని స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను వాహనదారులు, స్థానికులు ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. అయితే రూ.2.5 లక్షల విలువ చేసే కోళ్లు ఉన్నాయని డ్రైవర్ సునీల్ కుమార్ తెలిపాడు. ఈ ఘటనతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని డ్రైవర్ వాపోయాడు. ఈ ఘటనతో సమీపంలో ఉన్న జేవార్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# దేశంలో 109 కి చేరిన జేఎన్ 1 వేరియంట్..

దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకూ తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కొత్తగా దేశంలో 529 కొవిడ్ కేసులు బయటపడినట్లు కేంద్రం తెలిపింది. కరోనా ధాటికి మరో ముగ్గురు బలయ్యారు. ఇక జేఎన్ 1 వేరియంట్ కూడా దేశంలో వేగంగా విజృంభిస్తోంది. ఇప్పటికే దేశంలో 109 జేఎన్ 1 కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా.. మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు.




కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణ 2.. జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగి స్తోంది. గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.

మరోవైపు కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తజాగా కర్ణాటక ప్రభుత్వం కొత్త సలహా జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తులు 7 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కరోనా సోకిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల ఆరా తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక బుధవారం ఉదయం 8 గంటల వరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటివరకు మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు నమోదయ్యాయని.. మరణాల సంఖ్య 5,33,340 కి పెరిగింది.

# కన్నడ వివాదం.. బెంగళూరులో ఉద్రిక్తత

కర్ణాటకలో మరోసారి కన్నడ భాష పరిరక్షణ ఉద్యమం తలెత్తింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడలోనే పేర్లు రాయాలని రాజధాని బెంగళూరులో కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు రెచ్చిపోయారు. నేమ్ బోర్డులను చించేసి.. హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలపై దాడులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో మరో వివాదం చెలరేగింది. అన్ని దుకాణాల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడ భాషనే ఉపయోగించాలనే డిమాండ్ వెల్లువెత్తింది. ఈ క్రమంలోనే స్పందించిన బెంగళూరు కార్పొరేషన్.. అందరు దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా దుకాణాల ముందు ఉండే నేమ్ బోర్డులపై కన్నడ భాషలో పేర్లు రాయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బోర్డులను ధ్వంసం చేయడం, తొలగించడం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని బెంగళూరు తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు తమ సైన్ బోర్డుల్లో స్థానిక కన్నడ భాషనే ఉపయోగించాలని ఇటీవలే బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికె ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బెంగళూరులో కన్నడ రక్షా వేదికకు చెందిన కార్యకర్తలు ఓ హోటల్‌ను ధ్వంసం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కన్నడ రక్షా వేదిక కార్యకర్తలను అడ్డుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీలోగా బెంగళూరు నగరంలోని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు.. తమ నేమ్ బోర్డులపై 60 శాతం కన్నడ భాషను ఉపయోగించాలని ఇటీవలె బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లేని పక్షం లో ఆ దుకాణం ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామ ని.. ఆపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం సిద్ధ రామయ్య కన్నడ భాషను బాగా ప్రమోట్ చేసే వారు. కర్ణాటకలో నివసించేవారు ఎక్కువగా కన్నడ భాషను ఉపయోగించాలని కోరారు. కన్న డను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగం ఆరు నెలల్లోగా కన్నడ నేర్చుకోవాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇక బెంగళూరు మెట్రో స్టేష న్లలో హిందీ పేర్లను టేప్‌తో కప్పి ఉంచడం గత కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగింది.



# మరో క్రేజీ కాంబో

టాలీవుడ్‌లో మరో సెన్సేషనల్ కాంబో సెట్ అయ్యేలా కనిపిస్తోంది. టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో రామ్‌చరణ్ ఓ సినమా చేయనున్నాడని తెలుస్తోంది. దీనిపై చర్చలు నడుస్తున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చరణ్.. పెద్ది మూవీలో నటిస్తుండగా ఆ తర్వాత సుకుమార్‌తో సినిమా చేయనున్నాడు. ఇక ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో మూవీ చేస్తుండగా, ఆ తర్వాత ప్రభాస్‌తో సలార్ 2, అల్లు అర్జున్‌తో 'రావణం' మూవీస్ చేయనున్నాడు. ప్రస్తుతం సానా బుచ్చిబాబు డైరెక్షన్లో ' పెద్ది ' మూవీ చేస్తోన్న చరణ్ దానిపై చాలా ఆశలే పెట్టుకున్నాడు. విలేజ్ స్పోర్ట్స్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో చెర్రీ.. రగ్గడ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ చిత్రాన్ని వెంకట సతీష్ కిలారు నిర్మిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ కాగా.. కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు.'పెద్ది' తర్వాత రామ్‌చరణ్ వరుస సినిమాలను లైన్లో పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు. విశ్వసనీయ కథనం ప్రకారం.. చరణ్ నెక్ట్స్ ప్రశాంత్ నీల్ తో ఓ సినిమా చేయనున్నాడట. దీనిపై ఇరువర్గాల మధ్య చర్చలు నడుస్తున్నాయ ని, త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఇంకా చర్చల దశలోనే ఉందని, ప్రస్తుతానికి ఎలాంటి అప్‌డేట్ లేదని కొందరు అంటున్నా రు. దీనిపై ఇటు చరణ్ టీమ్ గానీ, అటు ప్రశాంత్ నీల్ టీమ్ గానీ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్ చిత్రాలతో ఇండియాలోనే టాప్ డైరెక్టర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దాని తర్వాత ఆయన 'సలార్ 2' తీయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక అల్లు అర్జున్‌తో 'రావణం' ప్రాజెక్టు లైన్లో ఉంది. ఇవన్నీ పూర్తి కావాలంటే కనీసం రెండు మూడేళ్లయినా పట్టేలా ఉంది. 'పెద్ది' వచ్చే ఏడాది మార్చి 27న రిలీజ్ కానుంది.


# మళ్లీ రిస్క్ చేస్తున్నాడా?



బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ సిరీస్ ధూమ్కి నాలుగో భాగం రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రణబీర్ కపూర్ దొంగ పాత్రలో నటించేందుకు అంగీకరించగా, ఈ ప్రాజెక్ట్‌ను వార్ 2 దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించబోతున్నాడు. తాజాగా ఇందులో పోలీస్ పాత్ర కోసం తెలుగు స్టార్ హీరోను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా వార్ 2 ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఈ పాత్రలో కనిపించనున్నాడని వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించిన మల్టీస్టారర్ మూవీ 'వార్ 2' ఆగస్టు 14న రిలీజై మొదటిరోజే మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. వీకెండ్ ముగియడంతో ఈ మూవీ కలెక్షన్లు దారుణంగా పడిపోయాయి. సోమవారం ఇండియా మొత్తం మీద కేవలం రూ.6.5 కోట్లు మాత్రమే కలెక్ట్ చేసిందంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఎన్టీఆర్ నటించడంతో ఈ చిత్రంపై తెలుగులోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ తర్వాత అదంతా ఒక్కసారిగా మారిపోయింది. హృతిక్ రోషన్‌ని బాగా హైలెట్ చేసి ఎన్టీఆర్‌ని సైడ్ క్యారెక్టర్‌గా మార్చేశారని ప్రేక్షకులు పెదవి విరిచారు. ఆ ప్రభావం కలెక్షన్లపై భారీగానే పడుతోంది. ఎన్టీఆర్ బాలీవుడ్ మూవీలో నటించి తప్పు చేశాడని ఫ్యాన్స్ కూడా ఫీలవుతున్నారు. ఎన్టీఆర్‌కి దక్కిన చేదు ఫలితంతో ఇప్పట్లో మరో తెలుగు హీరో బాలీవుడ్‌కి వెళ్లాలంటే భయపడే పరిస్థితి తలెత్తింది. అయితే తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం ఎన్టీఆర్ మరో హిందీ మూవీలో నటించనున్నారని తెలుస్తోంది.

అయితే ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రకి జూనియర్ ఎన్టీఆర్ ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నారట. జూనియర్ ఎన్టీఆర్ 'వార్ 2'తో బాలీవుడ్ అరంగ్రేటం చేసిన సంగతి తెలిసిందే కదా. అయితే ఇందులో నిజమెంత ఉందన్నది తెలియాల్సి ఉంది. ఎన్నో అంచనాలతో వచ్చిన 'వార్ 2' ఫ్లాప్ కావడంతో ఎన్టీఆర్‌తో పాటు ఆయన ఫ్యాన్స్ కూడా ఫీలవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ మరోసారి బాలీవుడ్ ప్రాజెక్ట్ ఓకే చేసే సాహసం చేస్తాడా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# నాని స్పెషల్ రోల్!



నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'హిట్ 3'తో హిట్టు కొట్టిన నాని.. ప్రస్తుతం 'ది ప్యారడైజ్' చిత్రంలో నటిస్తున్నారు. అంతేకాకుండా మెగాస్టార్ చిరంజీవి హీరోగా శ్రీకాంత్ ఓదెలతో ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇవే కాకుండా మరికొన్ని కథలను కూడా ఆయన వింటున్నట్లు టాక్. తాజాగా వినిపిస్తోన్న సమచారం ప్రకారం నాని ఓ తమిళ చిత్రంలో స్పెషల్ రోల్‌లో నటిస్తున్నారట. తమిళంతో పాటు తెలుగులోనూ క్రేజ్ ఉన్న హీరో కార్తి తమిజ్ డైరెక్షన్లో ఓ చిత్రంలో నటిస్తున్నారు. 'సర్దార్ 2', "ఖైదీ 2' చిత్రాల సీక్వెల్స్‌తో బిజీగా ఉన్న కార్తి తన 29న చిత్రాన్ని లైన్లో పెట్టారు. సముద్ర దొంగల కథ ఆధారంగా వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కునున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని ఓ స్పెషల్ రోల్‌లో నటించనున్నారట. ఇటీవల నాని హీరోగా వచ్చిన 'హిట్ 3' క్లైమాక్స్‌లో ఏసీపీ వీరప్పన్‌గా కార్తి సర్‌ప్రైజ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ హింట్‌లో కార్తి 'హిట్ 4'లో హీరోగా చేయనున్నారని క్లారిటీ వచ్చేసింది. హీరో నాని, కార్తి మధ్య మంచి స్నేహం బంధం ఉంది. కార్తి నటించి 'సత్యం సుందరం' సినిమా తనకు బాగా నచ్చిన చిత్రమని నాని 'హిట్ 3' ప్రమోషన్లలో చెప్పుకొచ్చారు. సినిమా రిలీజ్ అయ్యాక కార్తి ఆ చిత్రంలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాజాగా న్యూస్ ప్రకారం ' కార్తి 29 ' మూవీలో నాని క్యామియో రోల్ చేయనున్నారని తెలుస్తోంది. దీంతో ఇద్దరు ప్రతిభావంతులైన హీరోలని ఒకే స్క్రీన్‌పై ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# మరో ఛాలెంజింగ్ రోల్



రౌడీ జనార్దన్' సినిమాలో కీర్తి సురేష్ వేశ్య పాత్రలో కనిపించనుందన్న వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటివరకు పద్ధతిపాటుగా కనిపించిన కీర్తి, ఇటువంటి బోల్డ్ పాత్ర చేస్తుండటం అభిమానులకు షాక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తపై కీర్తి సురేష్ గానీ, మూవీ యూనిట్ గానీ అధికారికంగా స్పందించలేదు. ఇదిలా ఉండగా, నాని నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో కయాదు లోహర్ కూడా వేశ్య పాత్రలో నటిస్తోందని మరో గాసిప్ వినిపిస్తోంది. ఈ రెండు అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటనలు వచ్చే వరకు ఇజీబిన్ఖాంోటూబవేవన్నీ ఊహాగానాలేనని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించాలంటే వంద సినిమాల్లో నటించనక్కర్లేదు. ఒక్క మంచి సినిమాలో నటించినా చాలు వాళ్లు గుండెల్లో పెట్టుకుంటారు. అలాంటి అదృష్టమే కీర్తి సురేష్‌ది.

2016లో 'నేను శైలజ'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళ బ్యూటీ.. నేను లోకల్, మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి, అజ్ఞాతవాసి, రంగ్‌దే, సర్కారు వారి పాట వంటి సినిమాల్లో నటించింది. 2018లో నాగ్ అశ్విన్ డైరెక్షన్లో వచ్చిన 'మహానటి' గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. సావిత్రి బయోపిక్‌గా తెరకెక్కిన 'మహానటి' చిత్రం కీర్తి సురేష్ కెరీర్‌నే మార్చేసింది. సహజ నటనతో తెలుగువారికి దగ్గర కావడంతో పాటు ఉత్తమ నటిగా జాతీయ అవార్డు సైతం అందుకుంది. అయితే ఆ తర్వాత తెలుగులో ఆమె నటించిన పెద్దగా ఆడకపోవడంతో తమిళ, మలయాళ ఇండస్ట్రీల వైపు ఆసక్తి చూపించింది.

గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ బాలీవుడ్‌లోకి తెరంగ్రేటం చేసింది. తెరికి రీమేక్‌గా తెరకెక్కిన ' బేబీ జాన్' డిజాస్టర్ కావడంతో ఆమెకు గట్టి షాకే తగిలింది. ఇక చాలాకాలం తర్వాత టాలీవుడ్ వైపు చూసిన కీర్తి.. ఇటీవలే 'ఉప్పు కప్పురంబు' చిత్రంతో ఓటీటీ ప్రేక్షకుల్ని పలకరించింది. తాజాగా తెలుగులో ఆమెకు బంపరాఫర్ వచ్చినట్లు కొన్నాళ్లుగా వార్తలొస్తున్నాయి.' 'కింగ్‌డమ్'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు వస్తోన్న రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ దాని తర్వాత ' రౌడీ జనార్దన్ ' అనే చిత్రంలో నటించనున్నాడు. దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి కోలా రవికిరణ్ దర్శకత్వం వహించనున్నాడు. ఇందులో హీరోయిన్‌గా కీర్తి సురేష్‌ని తీసుకున్నట్లు ఎప్పటినుంచో వార్తలొస్తున్నా అధికారి ప్రకటన ఇంకా రాలేదు.

# అడివి శేష్ మాస్

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న 'డెకాయిట్' సినిమా టీజర్ వచ్చేసింది. ఇది ఒక మాస్ యాక్షన్ లవ్ స్టోరీ అనిపిస్తోంది. అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కన్నెపిట్టరో కన్ను కొట్టరో' పాట రీమిక్స్ తో టీజర్ ఆకట్టుకుంది. విజువల్స్, భీమ్స్ సంగీతం సినిమాపై అంచనాలు పెంచాయి. 2026 ఉగాదికి థియేటర్లలో విడుదల కానుంది. 'డెకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ బైలింగ్వల్ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 ఉగాది పండగని పురస్కరించుకుని మార్చి 19న థియేటర్లలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా టీజర్‌ను లాంచ్ చేశారు. ' డెకాయిట్ ' అనౌన్స్ మెంట్ వీడియోతోనే డిఫరెంట్ కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఇప్పటి వరకూ ఎక్కువగా క్లాస్ గా స్టైలిష్ యాక్షన్ సినిమాలతో అలరించిన అడివి శేష్.. ఈసారి మాస్ క్యారెక్టర్ చేస్తున్నాడని అందరికీ అర్థమైంది. ఇప్పుడు టీజర్




ను అవుట్ అంట్ యాక్షన్ సన్నివేశాలతో కట్ చేసారు. 'ఇది ఒక ప్రేమకథ' అనే ట్యాగ్ లైన్ కి తగ్గట్టుగా ఓ వైలెంట్ లవ్ స్టోరీ ఉండబోతోందని హింట్ ఇచ్చారు శేష్ మాస్ రోల్ లో చాలా ఈజ్ తో కనిపించారు. మృణాల్ ఠాకూర్ కూడా వైవిధ్యమైన క్యారక్టర్ ప్లే చేసినట్లు తెలుస్తోంది. హీరో హీరోయిన్ల మధ్య లవ్ స్టోరీని కొత్తగా డీల్ చేసినట్లు అర్థమవుతోంది. ఇందులో అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపిస్తుండగా.. ప్రకాష్ రాజ్, సునీల్ ఇతర పాత్రలు పోషించారు.అక్కినేని నాగార్జున నటించిన 'హలో బ్రదర్' సినిమాలోని 'కన్నెపిట్టరో కన్ను కొట్టరో' పాటను రీమిక్స్ చేసి ఈ టీజర్ లో వాడారు. అనురాగ్ కశ్యప్ కూడా ఆ సాంగ్ ని హమ్ చేయడం చూస్తుంటే, సినిమా మొత్తంలో అక్కడక్కడా వినిపిస్తుందనిపిస్తోంది. విజువల్స్, భీమ్స్ బ్యాగ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. ఓవరాల్ గా 'డెకాయిట్' టీజర్ సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది

# నిధి అగర్వాల్‌కి చేదు అనుభవం..



రాజాసాబ్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా జరిగిన ఓ ఈవెంట్ లో నటి నిధి అగర్వాల్ కు చేదు అనుభవం ఎదురైంది. అభిమానులు ఆమెను చుట్టుముట్టి, తాకే ప్రయత్నం చేయడంతో తీవ్ర ఇబ్బందికి గురైంది. ఈ సంఘటనపై నెటిజన్లు, గాయని చిన్మయి శ్రీపాద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకుల వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ, అభిమానం పేరుతో సెలబ్రిటీలను ఇబ్బంది పెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు.

మారుతి డైరెక్ట్ చేస్తున్న సినిమా 'ది రాజాసాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో రూపొందుతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ , రిద్ధి కుమార్ వంటి ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు రిలీజ్ డేట్లు మార్చుకున్న ఈ పాన్ ఇండియా మూవీని సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రమోషన్స్ లో భాగంగా బుధవారం ఈవెంట్‌లో నిధికి చేదు అనుభవం ఎదురైంది. 'ది రాజాసాబ్' నుంచి 'సహన సహన' అనే సెకండ్ సాంగ్ ను లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. దీని కోసం హైదరాబాద్ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులోని లులు మాల్‌లో ఈవెంట్ నిర్వహించారు. హీరోయిన్లు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లతో పాటుగా దర్శకుడు మారుతి, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, హాజరయ్యారు. దీనికి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తూ చిత్ర బృందాన్ని ఇబ్బంది పెట్టారు. హీరోయిన్లు కూర్చున్న సోఫాల మీదకు దూసుకొచ్చారు. ఒకానొక టైంలో వాళ్లను వారించినా వినిపించుకోలేదు.

ఈవెంట్ అయిపోయిన తర్వాత నిధి అగర్వాల్ కారు వద్దకు వస్తున్న సమయంలో అభిమానులు ఆమెను చాలా ఇబ్బందికి గురి చేశారు. పెద్ద ఎత్తున ఆమెను చుట్టు ముట్టారు. ఒడియమ్మా బంటీ అంటూ అత్యుత్సాహంతో ఆమెపై పడిపోయారు. కొంతమంది ఆమెను తాకే ప్రయత్నం చేశారు. సెక్యూరిటీ కూడా ఫ్యాన్స్ ని కంట్రోల్ చేయలేకపోయారు. చివరకు ఎలాగోలా కారు ఎక్కిన నిధి.. ఇదంతా ఏంటి అంటూ చిరాకు పడ్డారు. ముఖానికి చేతులు అడ్డుపెట్టుకుంటూ అసహనం వ్యక్తం చేశారు.రాజాసాబ్ ఈవెంట్ లో నిధి అగర్వాల్ ని అభిమానులు ఇబ్బంది పెట్టిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎంతగా ఇబ్బంది పడ్డారనేది ఇందులో క్లియర్‌గా కనిపిస్తోంది.

# 'మహారాజు' బాలయ్య...

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో యంగ్ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇటీవల బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ' అఖండ 2 ' సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలయ్య, ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో రిజల్ట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ, బాలకృష్ణ మాత్రం ఆ సినిమా విషయాన్ని పక్కన పెట్టి తన తదుపరి ప్రాజెక్ట్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కెరీర్‌లో వెనక్కి తిరిగి చూడకుండా ముందుకు దూసుకెళ్లే తత్వం ఉన్న బాలయ్య, ఇప్పటికే తన 111వ చిత్రంపై ఫుల్ కాన్సన్‌ట్రేషన్ పెట్టారు. ఈ సినిమాను దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించబోతున్న సంగతి తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఆ విజయం తర్వాత మరోసారి ఈ కాంబినేషన్ రిపీట్ కావడంతో అభిమానుల్లో అంచనాలు సహజంగానే పెరిగిపోయాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుండగా, మొదటి షెడ్యూల్‌లోనే బాలకృష్ణ పాల్గొనబోతున్నారని సమాచారం.



ఈ సినిమా పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుందని ఇప్పటికే విడుదలైన పోస్టర్ల ద్వారా స్పష్టమైంది. కథలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయనున్నారని, అందులో ఒక పాత్ర మహారాజుగా ఉండబోతుందని తెలుస్తోంది. ఇదే నేపథ్యంలో ఈ సినిమాకు 'మహారాజు' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారన్న టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. త్వరలోనే టైటిల్‌పై అధికారిక ప్రకటన రానుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.